హర్షిత్ ఇనిస్టిట్యూట్
చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in
ఉచిత Online Exams కొరకు www.99vidya.com

INDIAN HISTORY

జ్ఞానోదయ యుగం

1) **హీనయానులు ఏ భాషలో గ్రంథాలు రచించారు?**
1) హిందీ 2) పాళీ
3) సంస్కృతం 4) ఉర్దూ

2) **మహాయానులు ఏ భాషలో గ్రంథ రచన చేశారు?**
1) సంస్కృతం 2) హిందీ
3) దేవనాగరి 4) పాళీ

3) **బుద్ధుని జ్ఞానోదయానికి చిహ్నం?**
1) బోధి వృక్షం 2) తామర, పాదాలు
3) స్థూపం 4) చక్రం

4) **బుద్ధుని అవశేషాలపై నిర్మించబడిన నిర్మాణం?**
1) విహారం 2) స్థూపం
3) చైత్యం 4) ఆరామం

5) **బౌద్ధ సన్యాసుల విశ్రాంతి ప్రదేశాలు?**
1) ఆరామం 2) చైత్యం
3) విహారం 4) స్థూపం

6) **క్రీ.పూ.6వ శతాబ్దంలో ఎన్ని మతాలు ఆవిర్భవించాయి?**
1) 62 మతాలు 2) 64 మతాలు
3) 66 మతాలు 4) 68 మతాలు

7) **బౌద్ధమత స్థాపకుడు ఎవరు?**
1) సిద్ధోధనుడు 2) సిద్ధార్థుడు/గౌతమబుద్ధుడు
3) పార్శనాథుడు 4) వర్ధమాన మహావీరుడు

8) **గౌతమిబుద్ధుని తండ్రి ఎవరు?**
1) సిద్ధార్థుడు 2) రాహులుడు
3) సిద్ధోధనుడు 4) వర్ధమాన మహావీరుడు

9) **గౌతమబుద్ధుని తల్లి ఎవరు?**
1) గౌతమి 2) త్రిశల
3) యశోద 4) మాయాదేవి

10) **సిద్ధోధనుడు వివాహం చేసుకున్న కోసల రాకుమారై ఎవరు?**
1) త్రిశల 2) యశోద
3) మాయాదేవి 4) గౌతమి

11) **మాయాదేవి చెల్లెలు, గౌతమబుద్ధుడి పెంపుడు తల్లి ఎవరు?**
1) త్రిశల 2) గౌతమి
3) మాయాదేవి 4) యశోద

12) **గౌతమి అనేది బుద్ధుని యొక్క?**
1) గోత్రం 2) తల్లి పేరు
3) వంశం 4) తండ్రిపేరు

13) **గౌతమబుద్ధుడి భార్య ఎవరు?**
1) యశోద 2) యశోధర
3) త్రిశల 4) గౌతమి

14) **గౌతమబుద్ధుడి కుమారుడు ఎవరు?**
1) సిద్ధోధనుడు 2) కార్తికేయుడు
3) రాహులుడు 4) ఎవరూ కాదు

15) **గౌతమ బుద్ధుడు లుంబిని (నేపాల్ కపిలవస్తు)లో ఎప్పుడు జన్మించాడు?**
1) క్రీ.పూ. 563 2) క్రీ.పూ. 536
3) క్రీ.పూ. 564 4) క్రీ.పూ. 546

16) **గౌతమి బుద్ధుడికి జ్ఞానోదయం ఎక్కడ కలిగింది?**
1) సార్‌నాథ్ 2) కపిలవస్తు
3) కుశీనగరం 4) బోధ్‌గయ (బీహార్)

17) **బుద్ధుడి ఎన్నవ ఏట జ్ఞానోదయం కలిగింది?**
1) 33వ యేట 2) 34వ యేట
3) 35వ యేట 4) 36వ యేట

18) **గౌతమ బుద్ధుడు ఎప్పుడు మరణించాడు (నిర్యాణం)?**
1) క్రీ.పూ. 483 2) క్రీ.పూ. 438
3) క్రీ.పూ. 384 4) క్రీ.పూ. 348

19) **గౌతమి బుద్ధుడు ఎక్కడ మరణించాడు?**
1) ఉరువేల 2) కుశీనగరం
3) కపిలవస్తు 4) పావాపురి

20) **బుద్ధుడు ఏ తెగకు చెందినవాడు?**
1) జ్ఞాత్రిక 2) టొకారియన్
3) శాక్య 4) ఇల్బారి

21) **సిద్ధార్థుడు/బుద్ధుడు బయటకు వచ్చినపుడు చూసిన సంఘటనలు వరుసక్రమంలో రాయండి?**
1) రోగి, వృద్ధుడు, సన్యాసి, శవం
2) వృద్ధుడు, రోగి, శవం, సన్యాసి
3) సన్యాసి, శవం, రోగి, వృద్ధుడు
4) శవం, సన్యాసి, వృద్ధుడు, రోగి

22) **బుద్ధుడు సత్యాన్వేషణకై ఇంటి నుండి బయలుదేరడాన్ని ఏమంటారు?**
1) మహాపరి నిర్యాణం 2) సంబోధి
3) మహాభినిష్క్రమణ 4) ధర్మచక్ర పరివర్తన

23) **బుద్ధుడు ఎన్నవ ఏట సత్యాన్వేషణకు బయలుదేరాడు?**
1) 29వ యేట 2) 30వ యేట
3) 31వ యేట 4) 32వ యేట

24) **బుద్ధుడు బయలుదేరిన గుర్రపు బండి నడుపు స్వారీదారుని పేరు ఏమిటి?**
1) కంఠక 2) రుద్రక
3) చెన్నకేతు 4) అలారకామ

25) బుద్ధుడి గుర్రం పేరు ఏమిటి?
1) సాకృత్ 2) కంఠక
3) కరిష్మ 4) శతంతు

26) సిద్ధార్థుడు మొదట ఏ గురువులతో కలిసి ధ్యానం చేశాడు?
1) ఉపాలి, అనంతపిండక
2) రుద్రక, ఉపాలి
3) రుద్రక, అలారకామ 4) అలారకామ, అనంతపిండక

27) బీహార్‌లోని ఉరువేల గ్రామంలో బుద్ధుడికి సహాయపడిన మహిళ ఎవరు?
1) గౌతమి 2) సుజాతం
3) యశోద 4) యశోదర

28) ఉరువేల గ్రామంలో 49రోజులపాటు బుద్ధుడు ఏ చెట్టు కింద ధ్యానం చేశాడు?
1) రావి 2) వేప
3) జమ్మి 4) మర్రి

29) బుద్ధుడికి ఏ రోజున జ్ఞానోదయం అయింది?
1) వైశాఖ అమావాస్య 2) వైశాఖ దశమి
3) వైశాఖ ఏకాదశి 4) వైశాఖ పూర్ణిమ

30) బుద్ధుడికి జ్ఞానోదయం కావడాన్ని ఏమంటారు?
1) సంబోధి 2) మహాభినిష్క్రమణం
3) ధర్మచక్ర పరివర్తనం 4) మహాపరి నిర్యాణం

31) బుద్ధుడి జ్ఞానోదయ సమయంలో ఆటంకం కలిగించిన దెయ్యం ఏది?
1) ఘోరా 2) మార
3) చార 4) కార

32) సిద్ధార్థునికి జ్ఞానోదయం తర్వాత ఉరువేల గ్రామం ఏవిధంగా పిలవబడింది?
1) సిద్ధగయ 2) బుద్ధగయ
3) బోధ్‌గయ 4) సిద్ధార్థగయ

33) బుద్ధుడికి జ్ఞానోదయం తర్వాత రావి చెట్టు ఏ విధంగా పిలువ బడింది?
1) బుద్ధి వృక్షం 2) బోధి వృక్షంగా
3) బుద్ధ వృక్షం 4) పైవన్నీ

34) జ్ఞానోదయం తర్వాత సిద్ధార్థుడు ఏ విధంగా మారెను?
1) బుద్ధభగవాన్ 2) గౌతముడు
3) గౌతమబుద్ధుడు 4) శాక్యముని

35) జ్ఞానోదయం తర్వాత బుద్ధుడు మొదటిసారిగా ఐదుగురు బ్రహ్మణు లకు ధర్మ చక్రపరివర్తన (సత్యాన్ని బోధించడం) ఎక్కడ చేశాడు?
1) సార్‌నాథ్ (ఇసిపతానా) 2) కుశీనగరం
3) బోధ్‌గయ 4) కపిలవస్తు

36) వినయపీఠిక రచించింది?
1) ఆనంద 2) అంగుళిమాల
3) ఉపాళి 4) అనంతపిండక

37) బుద్ధుని తత్వంపై రచించిన గ్రంథం?
1) సుత్తపీఠిక 2) అభిదమ్మ పీఠిక
3) వినయపీఠిక 4) మహావిభాష శాస్త్రం

38) అభిదమ్మ పీఠికలోని కథావత్తు రచించినది?
1) మొగలిపుత్తతిస్య 2) వసుమిత్ర
3) మహాకశ్యప 4) అశ్వగోషుడు

39) మొదటి బౌద్ధ సంగీతి ఎప్పుడు జరిగింది?
1) క్రీ.పూ. 484 2) క్రీ.పూ. 482
3) క్రీ.పూ. 485 4) క్రీ.పూ. 483

40) మొదటి బౌద్ధ సంగీతిని రాజగృహంలో క్రీ.పూ. 483లో నిర్వహించిన రాజు?
1) అజాత శత్రువు 2) కాల అశోకుడు
3) కనిష్కుడు 4) అశోకుడు

41) బుద్ధుడి ముఖ్యమైన శిష్యులు ఎవరు?
1) రుద్రక, అలారకామ 2) గౌతమి, రాహులుడు
3) ఆనంద, ఉపాలి 4) అంగుళిమాల, అనంతపిండక

42) బుద్ధుడిచే బౌద్ధ మతంలోకి మార్చబడిన బందిపోటు దొంగ ఎవరు?
1) అంగుళిమాల 2) అనంత పిండక
3) ఉపాలి 4) ఆనంద

43) బుద్ధుని యొక్క అత్యంత ధనిక శిష్యుడు ఎవరు?
1) అంగుళిమాల 2) అనంత పిండక
3) ఆనంద 4) ఉపాలి

44) పురోహితుల ఆధిపత్యాన్ని, వేదాలను ఖండించింది?
1) బుద్ధుడు 2) సిద్ధోధనుడు
3) రాహులుడు 4) పార్శ్వనాథుడు

45) ఏ వర్ణం వారైనా మోక్షం పొందవచ్చని పేర్కొన్నది?
1) వర్ధమాన మహావీరుడు 2) బుద్ధుడు
3) పార్శ్వనాథుడు 4) సిద్ధోధనుడు

46) బుద్ధుని సిద్ధాంతం?
1) ఆర్య సత్యాలు 2) త్రిరత్నాలు
3) బోధి సత్యాలు 4) త్రిపీఠకాలు

47) ఆర్య సత్యాలు ఎన్ని?
1) 3 2) 4
3) 5 4) 6

48) ప్రత్యత్త సముద్పద సిద్ధాంతం చెప్పింది ఎవరు?
1) వర్ధమాన మహావీరుడు
2) పార్శ్వనాథుడు 3) సిద్ధోధనుడు
4) బుద్ధుడు

49) కారణం, ఫలితం లేకుండా ఏ పని జరగదు అని తెలిపే సిద్ధాంతం?
1) కర్మ సిద్ధాంతం 2) ధర్మ సిద్ధాంతం
3) ఆర్య సత్యాలు 4) ప్రత్యుత్త సముద్పద సిద్ధాంతం

50) గౌతమబుద్ధుడు ఎన్నవ ఏట మహాపరి నిర్యాణం (మరణం) చెందాడు?
1) 80 2) 82
3) 84 4) 86

51) బౌద్ధ మత పవిత్ర గ్రంథాలు?
1) త్రిరత్నాలు 2) త్రిపీటకాలు
3) వేదాలు 4) ఏవీకావు

52) బుద్ధుని బోధనల క్రమశిక్షణ నియమావళి పేర్కొనే గ్రంథం?
1) వినయపీఠిక 2) సుత్తపీఠిక
3) మహావిభాషశాస్త్రం 4) అభిదమ్మ పీఠిక

53) మొదటి బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించినది?
1) సభాకమి 2) మొగిలిపుత్రతిస్స
3) మహాకశ్యప 4) వసుమిత్ర

54) సుత్త పీఠిక, వినయ పీఠికలను ఏ బౌద్ధ సంగీతిలో రచించారు?
1) రెండవ 2) ఒకటవ
3) నాలుగవ 4) మూడవ

55) రెండవ బౌద్ధ సంగీతి ఎప్పుడు జరిగింది?
1) క్రీ.పూ. 381 2) క్రీ.పూ. 382
3) క్రీ.పూ. 383 4) క్రీ.పూ. 384

56) రెండవ బౌద్ధ సంగీతిని క్రీ.పూ. 383లో వైశాలి (బీహార్) లో నిర్వహించిన రాజు?
1) కాల అశోకుడు 2) అజాత శత్రువు
3) అశోకుడు 4) కనిష్కుడు

57) రెండవ బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించినది?
1) మహాకశ్యప 2) మొగలిపుత్ర తిస్స
3) సభాకమి 4) వసుమిత్ర

58) బౌద్ధ మతం మొదటిసారిగా రెండు శాఖలుగా ఏ బౌద్ధ సంగీతిలో చీలిపోయింది?
1) మొదటి సంగీతిలో 2) రెండవ సంగీతిలో
3) మూడవ సంగీతిలో 4) నాలుగవ సంగీతిలో

59) రెండవ బౌద్ధ సంగీతి తర్వాత బౌద్ధంలో వచ్చిన శాఖలు?
1) మహాయానులు, హీనయానులు
2) మహాయానులు, స్తవిరవాదులు
3) మహాసాంఘికులు, హీనయానులు
4) మహా సాంఘికులు, స్తవిరవాదులు

60) బుద్ధునికి మనిషి రూపాన్ని ఇచ్చి విగ్రహారాధన ప్రారంభించిన వారు ఎవరు ?
1) హీనయానులు 2) మహాయానులు
3) మహాసాంఘికులు 4) స్తవిరవాదులు

61) గౌతమబుద్ధుని పుట్టుకకు చిహ్నం ఏది?
1) తామర, పాదాలు 2) చక్రం
3) బోధి వృక్షం 4) స్థూపం

62) బుద్ధుడు ఇంటిని వదిలిపెట్టి పోవుటకు చిహ్నం?
1) చక్రం 2) గుర్రం
3) స్థూపం 4) తామర, పాదాలు

63) బుద్ధుడు చేసిన మొట్టమొదటి బోధనకు చిహ్నం?
1) తామర, పాదాలు 2) చక్రం
3) స్థూపం 4) బోధి వృక్షం

64) బుద్ధుని నిర్యాణం (మరణం) చిహ్నం?
1) తామర, పాదాలు 2) చక్రం
3) స్థూపం 4) బోధి వృక్షం

65) మూడవ బౌద్ధసంగీతిని పాటలీపుత్రంలో నిర్వహించింది ఎవరు?
1) అశోకుడు 2) కాల అశోకుడు
3) అజాత శత్రువు 4) కనిష్కుడు

66) మూడవ బౌద్ధ సంగీతి ఎప్పుడు జరిగింది?
1) క్రీ.పూ. 253 2) క్రీ.పూ. 252
3) క్రీ.పూ. 251 4) క్రీ.పూ. 254

67) మూడవ బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) మహాకశ్యప 2) మొగలిపుత్తతిస్య
3) సభాకమి 4) వసుమిత్ర

68) నాలుగవ బౌద్ధ సంగీతి ఎప్పుడు జరిగింది?
1) క్రీ.శ. 4వ శతాబ్దం 2) క్రీ.శ. 3వ శతాబ్దం
3) క్రీ.శ. 1వ శతాబ్దం 4) క్రీ.శ. 2వ శతాబ్దం

69) నాలుగవ బౌద్ధ సంగీతిని జులంధర్ / కుందలవనం (కాశ్మీర్)లో నిర్వహించింది ఎవరు?
1) అజాతశత్రువు 2) కనిష్కుడు
3) కాల అశోకుడు 4) అశోకుడు

70) నాలుగవ బౌద్ధ సంగీతికి అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎవరు?
1) అజాతశత్రువు, మహాకశ్యప
2) కాల అశోకుడు, హకమి
3) అశోకుడు, మొగలిపుత్ర తిస్స
4) వసుమిత్రుడు, అశ్వఘోషుడు

71) ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బుద్ధిజమ్‌గా పరిగణించబడే గ్రంథం ఏది?
1) సుత్తపీఠిక 2) మహావిభాష శాస్త్రం
3) అభిదమ్మ పీఠిక 4) వినయపీఠిక

72) మహావిభాష శాస్త్రమును రచించింది ఎవరు?
1) అశ్వగోషుడు 2) మొగలిపత్ర తిస్య
3) వసుమిత్రుడు 4) హకమి

73) బౌద్ధ మతం రెండవసారి ఏ బౌద్ధ సంగీతిలో చీలిపోయింది?
1) 2వ 2) 4వ
3) 3వ 4) 5వ

74) నాలుగవ బౌద్ధ సంగీతి తర్వాత ఉనికిలోనికి వచ్చిన బౌద్ధ మత శాఖలు ఏవి?
1) మహాసాంఘికులు, స్తవిరవాదులు
2) మహాయానులు, స్తవవిరవాదులు
3) మహాయానులు, హీనయానులు
4) మహాసాంఘికులు, హీనయానులు

75) హీలయోడోరస్ వాసుదేవున్ని పూజించినట్లుగా తెలియజేస్తున్న శాసనం?
1) అలహాబాద్ శాసనం 2) జునాఘడ్ శాసనం
3) బేస్‌నగర్ శాసనం 4) ఏదీకాదు

76) భారతదేశంలో అతి పురాతన స్థూపం?
1) సాంచీ 2) భట్టిప్రోలు
3) పిప్రవాహ 4) సారనాథ్

77) దక్షిణ భారతదేశంలో అతి పురాతన స్థూపం?
1) నాగార్జునకొండ 2) భట్టిప్రోలు (గుంటూరు)
3) గుంటుపల్లి 4) ఘంటశాల

78) భారతదేశంలో అతిపెద్ద స్థూపం?
1) సాంచీ 2) భట్టిప్రోలు
3) సారనాథ్ 4) పిప్రవాహ

79) బుద్ధుని జీవిత చరిత్రను తెలిపే కథలు?
1) నీతికథలు 2) జాతక కథలు
3) బోధికథలు 4) బోధిసత్వ కథలు

80) సిద్ధార్థుని సహోదరుడు ఎవరు?
1) రాహులుడు 2) సిద్ధోధనుడు
3) దేవదత్తుడు 4) గౌతముడు

81) ఆర్య సత్యాలలో రెండవది?
1) అష్టాంగ 2) తృష్ణ
3) దుంఖం 4) నిరోధ

82) ఆర్య సత్యాలలో మూడవది?
1) దు:ఖం 2) తృష్ణ
3) అష్టాంగ 4) నిరోధ

83) ఆర్య సత్యాలలో నాలుగవది?
1) దు:ఖం 2) అష్టాంగ
3) నిరోధ 4) తృష్ణ

84) గౌతమి బుద్ధుడు దు:ఖాన్ని నివారించుటకు ఉపయోగించిన మార్గం?
1) నిరోధ 2) సరియైన నడవడిక
3) సరియైన విశ్వాసం 4) అష్టాంగ మార్గం

85) సమ్యక్ వాక్కు సమ్యక్ క్రియ, సమ్యక్ జీవనము, సమ్యక్ శ్రమ, సమ్యక్ ఆలోచన, సమ్యక్ ధ్యానం, సమ్యక్ నిశ్చయము, సమ్యక్ దృష్టి ఏ మార్గంలోని అంశాలు?
1) ధర్మమార్గం 2) కర్మమార్గం
3) అష్టాంగ మార్గం 4) జ్ఞానమార్గం

86) అలారకమ వద్ద సిద్ధార్థుడు అభ్యసించినది?
1) సాంఖ్య దర్శనం 2) అనంత పిండక
3) ఉద్ధారక రామపుత్రుడు / రుద్రక
4) ఉపాళి

87) సిద్ధార్థునికి యోగాభ్యాసం ఉపదేశించిన గురువు?
1) అలారకామ 2) అనంతపిండక
3) ఉద్ధారక రామపుత్రుడు / రుద్రక
4) ఉపాళి

88) గయలో సిద్ధార్థుడు ధ్యాన నిమగ్నానికి కావడానికి ముందు స్నానం ఆచరించిన నది?
1) నిరంజన (లీలాజన) 2) రిజుపాలిక
3) వరుణ నది 4) ఆసి నది

89) జ్ఞానోదయం పొందిన సిద్ధార్థుడు ఎలా పిలవబడ్డాడు?
1) శాక్యముని 2) బుద్ధుడు లేదా తథాగతుడు
3) సిద్ధోధనుడు 4) మహావీరుడు

90) బుద్ధుడు అనగా ఎవరు?
1) అమరత్వం పొందినవాడు
2) అనంతుడు
3) బోధి పొందినవాడు 4) యోగి

91) తథాగతుడు అనగా?
1) సత్యాన్ని తెలుసుకున్నవాడు
2) బోధి పొందినవాడు 3) అమరత్వం పొందినవాడు
4) అనంతుడు

92) మొదటి బౌద్ధ సన్యాసి ఎవరు?
1) రాహులుడు 2) ఆనంద
3) ఉపాళి 4) గౌతమి

93) బుద్ధుని బోధనలకు ఆకర్షితురాలై సన్యాసిగా మారిన ప్రముఖ నాట్యగత్తె ఎవరు?
1) సుజాత 2) అమ్రపాలి
3) గౌతమి 4) త్రిశల

94) ప్రపంచంలోనే మొదటి మత సంస్థ అయిన బౌద్ధ సంఘాన్ని స్థాపించింది?
1) సిద్ధోధనుడు 2) రాహులుడు
3) బుద్ధుడు 4) అలారకామ

95) కుశి నగరంలో బుద్ధుడికి అతిథ్యం ఇచ్చింది ఎవరు?
1) అంగులిమాల 2) అనంతపిండక
3) చద 4) ఆనంద

96) కుశి నగరంలో విషాహారం వల్ల మరణించింది?
1) సిద్ధోధనుడు 2) పార్శ్వనాథుడు
3) బుద్ధుడు 4) వర్ధమాన మహావీరుడు

97) ఆర్య సత్యాలలో మొదటిది?
1) దు:ఖం 2) కోరిక
3) సరియైన నడవడిక 4) అష్టాంగ మార్గం

98) అనంతం, అమృతమయం అయిన మానసిక ప్రశాంత స్థితిని బౌద్ధ భాషలో ఏమంటారు?
1) నిర్వాణం 2) కైవల్యం
3) సిద్ధి 4) మోక్షం

99) బుద్ధుడు ప్రవచించిన మార్గం?
1) మధ్యేమార్గం 2) ఆదిమార్గం
3) అంత్యమార్గం 4) మోక్షమార్గం

100) మనిషి తన విధికి తనే కర్త అని చెప్పింది?
1) వర్ధమాన మహావీరుడు 2) బుద్ధుడు
3) దయానంద సరస్వతి 4) శంకరాచార్యుడు

101) భగవంతునిపై మౌనం వహించినది?
1) బుద్ధుడు 2) వర్ధమాన మహావీరుడు
3) శంకరాచార్యుడు 4) దయానంద సరస్వతి

102) బిక్షువులు చేయకూడని తప్పులను ఏమంటారు?
1) తిరువాక్య కల్వి 2) పతిమోక్ష
3) పేరుమండ్రం 4) ఇడంగై

103) సలకా అనగా?
1) ధ్యాన పద్ధతి 2) బోధనా పద్ధతి
3) బిక్షచేయు పద్ధతి 4) రహస్య ఓటింగ్‌పద్ధతి

104) బౌద్ధ సంఘంలో గృహస్థులైన బౌద్ధులకు గల పేరు?
1) ఉపాసకులు 2) భిక్షువులు
3) భక్తులు 4) సన్యాసులు

105) సంసార జీవితం లేనివారు?
1) సన్యాసులు 2) ఉపాసకులు
3) భిక్షువులు 4) భక్తులు

106) భిక్షువులు ఖచ్చితంగా ధరించాల్సిన దుస్తులు?
1) పసుపు పచ్చ రంగు దుస్తులు
2) తెలుపు రంగు దుస్తులు
3) ఎరుపు రంగు దుస్తులు
4) కాషాయం రంగు దుస్తులు

107) స్థవిరవాదులకు గల మరొక పేరు?
1) మహాయానులు 2) థెరవాదులు
3) హీనయానులు 4) విజ్ఞానవాదులు

108) అభిదమ్మ పీఠికలోని వాదోపవాదాలతో రూపొందించబడిన గ్రంథం?
1) అభిదమకోశ 2) కథావత్తు
3) శతశాస్త్రం 4) ఏదీకాదు

109) క్రీ.శ. 6వ శతాబ్దంలో ఏర్పడిన మరొక బౌద్ధమతశాఖ?
1) కాలచక్రయానం 2) మహాయానం
3) వజ్రాయనం 4) హీనయానం

110) మంత్ర తంత్రాలు, తాంత్రిక విద్యలతో కూడిన బౌద్ధమత శాఖ?
1) కాలచక్రయానం 2) వజ్రాయనం
3) హీనయానం 4) మహాయానం

111) ప్రస్తుతం వజ్రాయన బౌద్ధం అమలులో ఉన్న దేశం?
1) టిబెట్ 2) భూటాన్
3) నేపాల్ 4) చైనా

112) బౌద్ధ మత పవిత్ర గ్రంథాలు అయిన త్రిపీటకములు రచించబడిన భాష?
1) హిందీ 2) పాళీ
3) ఉర్దూ 4) సంస్కృతం

113) బుద్ధుడిని మత గురువుగా మాత్రమే భావించినది?
1) మహాయానము 2) కాలచక్రయానము
3) వజ్రయానము 4) హీనయానము

114) మహాయానంలో బుద్ధునితో పాటు ప్రముఖ పాత్రవహించినది?
1) జంగములు 2) భిక్షువులు
3) శిష్యులు 4) బోధిసత్వులు

115) లలిత కళలకు ప్రతీకగా నిలిచే బుద్ధుని రూపం?
1) బోధిసత్వ మంజుశ్రీ 2) బోధిసత్వ అమితాభ
3) బోధిసత్వ అవలోకితేశ్వర
4) బోధిసత్వ పద్మపాణి

116) చేతిలో గ్రంథంతో జ్ఞానానికి ప్రతిరూపంగా ఉన్న బుద్ధుని రూపం?
1) బోధిసత్వ మంజుశ్రీ 2) బోధిసత్వ పద్మపాణి
3) బోధిసత్వ అమితాభ 4) బోధిసత్వ అవలోకితేశ్వర

117) నాట్య భంగిమలో ఉండి, అమిత ఆనంద రూపంలో ఉన్న బుద్ధుని రూపం?
1) బోధిసత్వ పద్మపాణి 2) బోధిసత్వ అవలోకితేశ్వర
3) బోధిసత్వ అమితాభ 4) బోధిసత్వ మంజుశ్రీ

118) కోపం కలిగి వజ్రాయుధంతో ఉన్న బుద్ధుని రూపం?
1) బోధిసత్వ పద్మపాణ 2) కుష్టిగర్భ
3) బోధిసత్వ అవలోకితేశ్వర
4) బోధిసత్వ అమితాభ

119) ధ్యాన స్థితిలో ఉన్న బుద్ధుని రూపం?
1) బోధిసత్వ అవలోకితేశ్వర
2) బోధిసత్వ అమితాభ 3) బోధిసత్వ పద్మపాణి
4) బోధిసత్వ మైత్రేయ

120) రాబోయే కాలంలో జన్మించే బుద్ధుని రూపం?
1) బోధిసత్వ మైత్రేయ 2) బోధిసత్వ పద్మపాణి
3) బోధిసత్వ మంజుశ్రీ 4) బోధిసత్వ అమితాభ

121) నిలుచుని ఉన్న బుద్ధ విగ్రహాలు మరియు బోధీసత్వ విగ్రహాల శిల్పకళలో ఉన్నాయి?
1) మధుర 2) గాంధార
3) ద్రవిడ 4) వేసర

122) కూర్చుని ఉన్న బుద్ధ విగ్రహాలు ఏ శిల్పకళలో ఉన్నాయి?
1) మధుర 2) ద్రవిడ
3) గాంధార 4) వేసర

123) బుద్ధుని చుట్టూ పుష్పాలు, లతలతో అలంకరణలు ఏ శిల్పకళలో ఉన్నాయి?
1) మధుర 2) అమరావతి
3) గాంధార 4) వేసర

124) శిశు నాగవంశంలో బౌద్ధం వ్యాప్తికి దోహదపడినవారు?
1) శిశునాగుడు 2) బింబిసారుడు
3) కాల అశోకుడు 4) ధననందుడు

125) అవతార విధానం వల్ల బుద్ధుడిని ఎన్నవ అవతారంగా బ్రహ్మణులు పేర్కొన్నారు?
1) 6వ 2) 7వ
3) 8వ 4) 9వ

126) బౌద్ధధర్మ త్రిపీటకాలలో ముఖ్యమైనది?
1) వినయ పీఠిక 2) సుత్తపీఠిక
3) అభిదమ్మ పీఠిక 4) పైవన్నీ

127) అశ్వఘోషుడు రచించిన కావ్యాలు?
1) మహావిభాషశాస్త్రం 2) అభిదమ్మకోశ
3) బుద్ధ చరిత, సౌందరవనం
4) పైవన్నీ

128) అశ్వఘోషుడు రచించిన సంస్కృత నాటకం?
1) బుద్ధ చరిత 2) శారిపుత్ర ప్రకరణం
3) విశుద్ధిమార్గ 4) సౌందరవనం

129) శూన్య వాదాన్ని ప్రతిపాదించింది?
1) మహాదేవ భిక్షువు 2) ఆర్యదేవుడు
3) బుదధపాలితుడు 4) ఆచార్య నాగార్జునుడు

130) విశుద్ధిమార్గ అను గ్రంథం రచించింది?
1) బుద్ధఘోష 2) అశ్వఘోషుడు
3) వసుమిత్రుడు 4) బుధపాలితుడు

131) కృష్ణ వాసుదేవుని ప్రస్తావన మొదటిసారిగా గల గ్రంథం?
1) ముండకోపనిషత్తు 2) చాందొగ్య ఉపనిషత్తు
3) కథోపనిషత్తు 4) పైవన్నీ

132) సుత్త పీఠిక చివరి భాగమైన బుద్ధుని కాలములో గల జాతక కథల సంఖ్య?
1) 547 2) 546 3) 545 4) 544

133) జాతక కథలలో అధిక భాగం ఏవి?
1) నీతి కథలు 2) ధ్యానకథలు
3) మోక్ష కథలు 4) బోధి కథలు

134) జాతక కథలన్నింటిలో కథానాయకుడు?
1) బుద్ధుడు 2) రాహులుడు
3) బోధిసత్వుడు 4) ఎవరూకాదు

135) శుంగుల చేత అభివృద్ధి పరచబడిన స్థూపం ఏది?
1) రుమిండి 2) బార్హుత్
3) కాందహార్ 4) సోపోరా

136) ప్రపంచంలోనే అతిపెద్ద స్థూపం?
1) బొరోబూదూరు (జావా, ఇండోనేషియా)
2) సారనాథ్ 3) సాంచి
4) సోపోరా

137) హర్షుని కాలంలో బోధి వృక్షాన్ని నాశనం చేసింది?
1) గృహవర్మన్ 2) దేవగుప్తుడు
3) దివాకరమిత్రుడు 4) గౌడ శశాంకుడు

138) అద్వైత సిద్ధాంతం ద్వారా బౌద్ధం యొక్క ఉనికిని దెబ్బతీసింది?
1) ఆదిశంకరాచార్య 2) రామానుజాచార్య
3) మధ్వాచార్యుడు 4) వల్లభాచార్యుడు

139) జైన మతాన్ని స్థాపించింది?
1) పార్శ్వనాథుడు 2) రిషభనాథుడు
3) వర్ధమాన మహావీరుడు
4) గోసలి ముక్కలిపుత్ర

140) జైనమత చారిత్రాత్మక స్థాపకుడు ఎవరు?
1) పార్శ్వ నాథుడు
2) రిషభనాథుడు
3) వర్ధమాన మహావీరుడు
4) గోసలి ముక్కలిపుత్ర

141) జైనమత నిజమైన స్థాపకుడు ఎవరు?
1) వర్ధమాన మహావీరుడు
2) రిషభనాథుడు
3) పార్శ్వనాథుడు
4) గోసలి ముక్కలిపుత్ర

142) వర్ధమాన మహావీరుని తండ్రి ఎవరు?
1) సిద్దోధనుడు 2) సిద్ధార్థుడు
3) రిషభనాథుడు 4) పార్శ్వనాథుడు

143) వర్ధమాన మహావీరుకి ఎన్నవఏట జ్ఞానోదయం అయింది?
1) 42వ 2) 43వ 3) 44వ 4) 45వ

144) " ఏకాంత ధర్మం" గా ఏ మతాన్ని పేర్కొంటారు?
1) శైవ మతం 2) హిందు మతం
3) జుడాయిజం 4) భాగవత మతం

145) అర్హంత్ అనగా?
1) సత్యాన్ని తెలుసుకున్నవారు
2) జ్ఞానాన్ని పొందినవారు
3) సిద్ధుడు
4) శత్రువును జయించినవాడు

146) జైనమత ప్రకారం కైవల్యం (మోక్షము) సాధించుటకు పాటించాల్సినవి?
1) ఆర్య సత్యాలు 2) సరియైన నడవడిక
3) సరియైన విశ్వాసం 4) త్రిరత్నాలు

147) సరియైన విశ్వాసము, సరియైన జ్ఞానము, సరియైన నడవడిక మొదలైనవి వేటిలోని అంశాలు?
1) ఆర్య సత్యాలు 2) జాతక కథలు
3) త్రిరత్నాలు 4) నీతి కథలు

148) వర్ధమాన మహావీరుని తల్లి ఎవరు?
1) త్రిశల 2) ప్రియదర్శిని
3) యశోదర 4) యశోద

149) వర్ధమాన మహావీరుని తల్లి ఏ రాజ్యానికి చెందినది?
1) లిచ్ఛవీ 2) కోశల
3) ఛేది 4) అవంతి

150) వర్ధమాన మహావీరుడి కూతురు ఎవరు?
1) గౌతమి 2) సుజాత
3) ప్రియదర్శిని (అన్నోజా)
4) త్రిశల

151) అన్నోజా భర్త ఎవరు?
1) జమాలి 2) ఆనంద
3) అలారకామ 4) ఉపాలి

152) వర్ధమాన మహావీరుడి మొదటి శిష్యుడు?
1) రాహులుడు 2) అలారకామ
3) జమాలి 4) ఉపాలి

153) వర్ధమాన మహావీరుడి జన్మస్థలం ఏది?
1) కుంద గ్రామం 2) జృంబికవనం
3) పావాపురి 4) కుశినగరం

154) వర్ధమాన మహావీరుడు ఎప్పుడు జన్మించాడు?
1) క్రీ.పూ. 510 2) క్రీ.పూ. 540
3) క్రీ.పూ. 520 4) క్రీ.పూ. 530

155) వర్ధమాన మహావీరునికి జ్ఞానోదయం అయిన ప్రదేశం?
1) ఉరువేల 2) కుందగ్రామం
3) పావాపురి 4) జృంబికవనం

156) వర్ధమాన మహావీరుడు ఎచ్చట మరణించాడు?
1) పావాపురి 2) కుశినగరం
3) కుందా గ్రామం 4) జృంబికవనం

157) వర్ధమాన మహావీరుడు ఏ సంవత్సరంలో కైవల్యం చెందాడు?
1) క్రీ.పూ. 462 2) క్రీ.పూ. 468
3) క్రీ.పూ. 464 4) క్రీ.పూ. 466

158) వర్ధమాన మహావీరుడు ఏ తెగకు చెందినవాడు?
1) శాక్య 2) జ్ఞాత్రిక
3) టొకొరియస్ 4) ఇల్బారి

159) అజ్వీక మత స్థాపకుడు?
1) సిద్ధార్థుడు 2) వర్ధమాన మహావీరుడు
3) రాహులుడు 4) గోసలి మక్కలిపుత్ర

160) వర్ధమాన మహావీరుడు ఎన్నవ యేట సత్యాన్వేషణకు బయలు దేరాడు?
1) 28వ యేట 2) 29వ యేట
3) 30వ యేట 4) 31వ యేట

161) మొదటి మహావీరుడు ఎవరితో కలిసి సత్యాన్వేషణకు ప్రయత్నించాడు?
1) రాహులుడు 2) సిద్ధోధనుడు
3) గోసలి మక్కలిపుత్ర 4) అలారకామ

162) సరియైన నడవడికలో ఎన్ని సిద్ధాంతాలు ఉన్నాయి?
1) 5 2) 6
3) 7 4) 8

163) సత్యం, అహింస, అపరిగ్రహం, అస్తేయం, బ్రహ్మచర్యము అనునవి?
1) సరియైన నడవడికలోని 5 సిద్ధాంతాలు
2) త్రిపీఠకాలలోని
3) త్రిరత్నాలలోనివి
4) ఆర్య సత్యాలలోనివి

164) బ్రహ్మచర్యమును ఎవరు చేర్చారు?
1) రిషభనాథుడు 2) పార్శ్వనాథుడు
3) వర్ధమాన మహావీరుడు
4) గోసలి ముక్కలిపుత్ర

165) దక్షిణ భారతదేశంలోని కర్ణాటక ప్రాంతానికి జైనులు ఎవరి నేతృత్వంలో వలస వచ్చారు?
1) స్థూలభద్రుడు 2) భద్రబాహు
3) దేవార్ధఘని 4) హేమచంద్రుడు

166) స్థూలబాహుని నేతృత్వంలో జైనులు ఎక్కడ ఉన్నారు?
1) శ్రావణ బెలగొళ 2) అవంతి
3) మగధ 4) అంగ

167) భద్రబాహు నేతృత్వంలోని జైనులను ఏమంటారు?
1) దిగంబరులు 2) మహాయానులు
3) హీనయానులు 4) శ్వేతాంబరులు

168) స్థూలభద్రుని నేతృత్వంలోని జైనులను ఏమంటారు?
1) మహాయానులు 2) హీనయానులు
3) శ్వేతాంబరులు 4) దిగంబరులు

169) మొదటి జైన పరిషత్ ఎక్కడ జరిగింది?
1) వల్లభి 2) పాటలీపుత్రం
3) మధుర 4) రాజగృహం

170) చార్వాక మతమును స్థాపించింది ఎవరు?
1) గోసలి ముక్కలిపుత్ర 2) వర్ధమాన మహావీరుడు
3) లోకాయత 4) సిద్ధోధనుడు

171) క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఎన్ని మహాజనపదాలు ఆవిర్భవించాయి?
1) 16 2) 17
3) 18 4) 19

172) అంగుత్తర నికయ అనే గ్రంథంలో పేర్కొన్నది?
1) అష్టాదశ జనపదాల గురించి
2) షోడజనపదాల గురించి
3) ద్వాదశ జనపదాల గురించి
4) త్రయోదశ జనపదాల గురించి

173) మగధ రాజధాని?
1) రాజగృహం 2) చంపా
3) వైశాలి 4) సుక్తిమతి

174) అంగా రాజ్య రాజధాని ఏది?
1) వైశాలి 2) చంపా
3) సుక్తిమతి 4) మహిష్మతి

175) 16 మహాజనపదాలలో గణ రాజ్యాలు ఏవి?
1) పాంచాల, కురు 2) శూరసేన, గాంధార
3) లిచ్ఛవి, మల్ల 4) మగధ, అవంతి

176) మొదటి జైన పరిషత్‌లో స్థూలభద్ర రచించిన 12 అంగములను తిరస్కరించినది ఎవరు?
1) భద్రబాహు 2) దేవార్ధఘని
3) హేమచంద్రుడు 4) కుమారపాలుడు

177) జైనమతం శ్వేతాంబర, దిగంబర అనే శాఖలుగా ఏ జైన పరిషత్‌లో విడిపోయింది?
1) రెండవ 2) ఒకటవ
3) మూడవ 4) నాలుగవ

178) మొదటి జైన పరిషత్‌కు నేతృత్వం వహించింది ఎవరు?
1) భద్రబాహు, స్థూలభద్ర 2) దేవార్ధఘని
3) హేమచంద్రుడు 4) కుమారపాలుడు

179) రెండవ జైన సంగీతి ఎప్పుడు జరిగింది?
1) క్రీ.శ. 3వ శతాబ్దం 2) క్రీ.శ. 5వ శతాబ్దం
3) క్రీ.శ. 6వ శతాబ్దం 4) క్రీ.శ. 4వ శతాబ్దం

180) రెండవ జైన పరిషత్‌ను గుజరాత్‌లోని వల్లభిలో నిర్వహించిన రాజవంశం ఏది?
1) మౌర్య వంశం 2) చాళుక్య వంశం
3) శిశునాగ వంశం 4) మైత్రేయ వంశం

181) రెండవ జైన పరిషత్‌కు అధ్యక్షుడు ఎవరు?
1) భద్రబాహు, స్థూలభద్ర 2) కుమారపాలుడు
3) హేమచంద్రుడు 4) దేవర్ధఘని

182) జైన సాహిత్యాలు అయిన అంగాలు, పూర్వములు, ఉపాంగములు ఏ జైన పరిషత్‌లో సేకరించబడ్డాయి?
1) 1వ 2) 2వ
3) 3వ 4) 4వ

183) క్రీ.శ. 12వ శతాబ్దంలో వల్లభి, మధుర (ఉత్తరప్రదేశ్) లలో జైన పరిషత్‌లకు అధ్యక్షత వహించినది ఎవరు?
1) దేవార్ధఘని 2) హేమచంద్రుడు
3) కుమారపాలుడు 4) భద్రబాహు, స్థూలభద్ర

184) ప్రపంచంలో ఉత్సరపాణి (అభివృద్ధి దశ), అవసరపాణి (పతన దశ) అనే దశలు లెక్కించలేనన్ని ఉంటాయని తెలిసే జైన మత సిద్ధాంతం ఏది?
1) సలక పురుష సిద్ధాంతం
2) కర్మ సిద్ధాంతం 3) ధర్మ సిద్ధాంతం
4) ఆత్మల పునర్జన్మ సిద్ధాంతం

185)ఒక యుగంలో 63 మంది సలక పురుషుల్లో 24 మంది తీర్థం కరులు, 12 మంది విశ్వచక్రవర్తులు ఉంటారని తెలిపే సిద్ధాంతం ఏది?
1) కర్మ సిద్ధాంతం 2) సలక పురుష సిద్ధాంతం
3) ధర్మ సిద్ధాంతం 4) ఆత్మల పునర్జన్మ సిద్ధాంతం

186)లిచ్ఛవి రాజ్య రాజధాని?
1) చంపా 2) సుక్తిమతి
3) వైశాలి 4) మహిష్మతి

187)కాశీ రాజ్య రాజధాని?
1) వారణాసి 2) ఉజ్జయిని
3) కౌశాభి 4) మహిష్మతి

188)వత్స రాజ్య రాజధాని?
1) చంపా 2) కౌశాంభి
3) వైశాలి 4) ఉజ్జయిని

189)అవంతి రాజ్యం ఉత్తర భాగానికి రాజధాని?
1) వైశాలి 2) మహిష్మతి
3) ఉజ్జయిని 4) సుక్తిమతి

190)అవంతి రాజ్యానికి దక్షిణవైపు రాజధాని?
1) సుక్తిమతి 2) మహిష్మతి
3) వైశాలి 4) ఉజ్జయిని

191) అశ్మక రాజ్య రాజధాని?
1) శ్రావస్థి 2) మల్ల
3) బోధన్ 4) రాజపురం

192)మత్స్య రాజ్య రాజధాని?
1) శ్రావస్థి 2) రాజపురం
3) మల్ల 4) విరాటనగరం

193)కోశల రాజ్య రాజధాని?
1) శ్రావస్థి 2) వైశాలి
3) మహిష్మతి 4) చంపా

194)కుశీనగరం, పావపురి ఏ రాజ్య రాజధానులు?
1) కాశీ 2) మల్ల
3) అవంతి 4) వత్స

195)ఛేది రాజ్య రాజధాని?
1) సుక్తిమతి 2) మహిష్మతి
3) శ్రావస్థి 4) రాజగృహం

196)లిచ్ఛవీ రాజ్యమును ఆక్రమించుటకు అజాతశత్రువుకు సహకరించిన అతని ప్రధాని ఎవరు?
1) వస్సాకర 2) జీవకుడు
3) చేతకుడు 4) పుక్కుసతి

197)పాటలీపుత్ర దుర్గమును నిర్మించింది ఎవరు?
1) బింబిసారుడు 2) అజాత శత్రువు
3) నాగదాసుడు 4) బిందుసారుడు

198)రాజధానిని పాటలీపుత్రమునకు మార్చిన హర్యాంక వంశరాజు ఎవరు?
1) బింబిసారుడు 2) నాగదాసుడు
3) బిందుసారుడు 4) ఉదయసుడు

199)హర్యాంక వంశంలో చివరివాడు ఎవరు?
1) బింబిసారుడు 2) బిందుసారుడు
3) ఉదయనుడు 4) నాగదాసుడు

200)శిశునాగ వంశంను స్థాపించింది ఎవరు?
1) కాలఅశోకుడు 2) బింబిసారుడు
3) శిశునాగుడు 4) ధననందుడు

201)శిశునాగుడు రాజధానిని పాటలీపుత్రం నుండి ఎక్కడికి మార్చాడు?
1) వైశాలి 2) రాజగృహం
3) రాజపురం 4) శ్రావస్థి

202)కురు రాజ్య రాజధాని?
1) కౌశాంభి 2) హస్తినాపుర
3) శ్రావస్థి 4) రాజగృహం

203)గాంధరరాజ్య రాజధాని తక్షశిల ఏ నదుల మధ్య ఉంది?
1) సింధు, జీలం 2) జీలం,చీనాబ్
3) రావి, బియాస్ 4) బియాస్, సట్లెజ్

204)కాంభోజ రాజ్య రాజధాని?
1) రాజగృహం 2) రాజపురం
3) కౌశాంభి 4) ఉజ్జయిని

205)మగధపై హర్యాంక వంశమును స్థాపించినది?
1) అజాతశత్రువు 2) బిందుసారుడు
3) బింబిసారుడు 4) ఉదయసుడు

206)బింబిసారుడు కోశలాదేవిని వివాహం చేసుకొని కట్నంగా పొంది నది?
1) వత్స 2) కాశీ
3) ఛేది 4) అంగ

207)బుద్ధుడు, వర్ధమాన మహావీరునికి సమకాలీనుడు అయిన హర్యాంక వంశ రాజులు ఎవరు?
1) బింబిసారుడు, అజాతశత్రువు
2) అజాతశత్రువు, ఉదయసుడు
3) అజాతశత్రువు, నాగదాసుడు
4) బింబిసారుడు, ఉదయసుడు

208)అవంతీ పాలకుడు చండప్రద్యోతకు కామెర్ల వ్యాధిని నయం చేయుటకు బింబిసారుడు పంపిన వైద్యుడు?
1) వస్సాకర 2) చేతకుడు
3) జీవకుడు 4) పుక్కుసతీ

209)బింబిసారుని తర్వాత మగధ పాలకుడు?
1) అజాత శత్రువు 2) ఉదయసుడు
3) నాగదాసుడు 4) బిందుసారుడు

210)అమ్రపాలీ యుద్ధంలో కోశలరాజు ప్రసన్నజిత్తును ఓడించింది ఎవరు?
1) బింబిసారుడు 2) అజాతశత్రువు
3) ఉదయసుడు 4) నాగదాసుడు

211) కాల అశోకుడు రెండవ బౌద్ధ సంగీతిని ఎక్కడ నిర్వహించాడు?
1) రాజగృహం 2) వైశాలి
3) పాటలీపుత్ర 4) జలంధర్

212)నంద వంశ స్థాపకుడు ఎవరు?
1) ధననందుడు 2) మహా పద్మనందుడు
3) ఉదయనందుడు 4) నాగనందుడు

213) రాజధానిని వైశాలినుండి పాటలీపుత్రమునకు మార్చినది?
1) ధననందుడు 2) ఉదయనందుడు
3) మహాపద్మనందుడు 4) నాగనందుడు

214) 2వ పరశురాముడు, సర్వక్షతాంత్రిక ఎవరి బిరుదులు?
1) బింబిసారుడు 2) అజాతశత్రువు
3) మహాపద్మనందుడు 4) ధననందుడు

215) నందుల చివరి పాలకుడు అయిన ధననందుడిని అంతం చేసి మగధపై మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించింది?
1) అశోకుడు 2) చంద్రగుప్త మౌర్యుడు
3) బిందుసారుడు 4) దశరథుడు

216) బౌద్ధ గ్రంథాలు ఏ భాషలో రచించబడ్డాయి?
1) సంస్కృతం 2) హిందీ
3) ఉర్దూ 4) పాళీ

217) జైన మత గ్రంథాలు ఏ భాషలో రచించబడ్డాయి?
1) అర్ధమగధి ప్రాకృతం 2) పాళీ
3) హిందీ 4) సంస్కృతం

218) షడ్దర్శనాలలో రెండవది?
1) సాంఖ్య దర్శనము 2) న్యాయ దర్శనము
3) యోగ దర్శనము 4) వైశేషిక దర్శనము

219) న్యాయ దర్శనమును ప్రతిపాదించినది?
1) ఉలుగకన్నద 2) కపిలుడు
3) పతంజలి 4) గౌతముడు

220) షడ్దర్శనాలలో మూడవది?
1) యోగ దర్శనము 2) సాంఖ్య దర్శనము
3) న్యాయ దర్శనము 4) వైశేషిక దర్శనము

221) యోగ దర్శనమునకు మూల పురుషుడు?
1) పతంజలి 2) గౌతముడు
3) ఉలుగకన్నద 4) కపిలుడు

222) షడ్దర్శనములలో నాల్గవది?
1) సాంఖ్య దర్శనము 2) వైశేషిక దర్శనము
3) యోగ దర్శనము 4) న్యాయ దర్శనము

223) పాశ్చాత్య నాగరికతకు జన్మభూమిగా భావించబడే గ్రీకు దేశంలో నూతన ఆధ్యాత్మిక ధోరణికి నాంది పలికింది?
1) సోక్రటీస్ 2) డైమకస్
3) ఒనోసిక్రెట్స్ 4) ఏరియన్

224) చైనా దేశంలో నూతన తాత్విక ధోరణులకు ఆద్యులు ఎవరు?
1) మోసస్, జొరాస్ట్రర్ 2) కన్ఫ్యూసియస్, మోసస్
3) జొరాస్ట్రర్, లావోత్సేలు 4) కన్ఫ్యూషియస్, లావోత్సేలే

225) పారశీక దేశంలో మతాన్ని సమూలంగా మార్చివేసినది?
1) లావోత్సేలు 2) తరాహ్
3) జోరాస్ట్రర్‌లు 4) అనలెక్స్

226) బ్రాహ్మణుల వలన మోక్షం అనేది అందుబాటులోకి లేకుండా పోయింది ఏ వర్ణం వారికి?
1) వైశ్యులు 2) శూద్రులు
3) క్షత్రియులు 4) బౌద్ధులు

227) క్రీ.పూ. 6వ శతాబ్దంలో నూతనంగా ఆవిర్భవించిన 6 వేదాంత వ్యవస్థలను ఏమని పిలిచారు?
1) బ్రాహ్మణాలు 2) ఉపనిషత్తులు
3) షడ్దర్శనాలు 4) ఉపవేదాలు

228) షడ్దర్శనాలలో మొదటిది?
1) వైశేషిక దర్శనం 2) సాంఖ్య దర్శనం
3) న్యాయ దర్శనం 4) యోగ దర్శనం

229) సాంఖ్య దర్శనమును ప్రతిపాదించింది ఎవరు?
1) కపిలుడు 2) ఉలుగకన్నద
3) అక్షపద గౌతమి 4) పతంజలి

230) సృష్టిని, ప్రపంచ స్వరూపాన్ని శాస్త్రీయంగా వ్యాఖ్యానించుటకు ప్రథమంగా ప్రయత్నించినది?
1) వైశేషిక దర్శనము 2) న్యాయ దర్శనము
3) సాంఖ్య దర్శనము 4) యోగ దర్శనము

231) ప్రకృతి శక్తుల సమ్మేళనంతో జగత్తు ఏర్పడిందని తెలియజేసేది?
1) యోగ దర్శనము 2) సాంఖ్య దర్శనం
3) వైశేషిక దర్శనము 4) న్యాయ దర్శనము

232) వైశేషిక దర్శనాన్ని ప్రతిపాదించింది?
1) గౌతముడు 2) కపిలుడు
3) కణాదుడు 4) పతంజలి

233) అణువు అనునది ప్రపంచానికి మౌలిక పదార్థమని తెలుపునది?
1) వైశేషిక దర్శనము 2) యోగ దర్శనము
3) న్యాయ దర్శనము 4) సాంఖ్య దర్శనము

234) భగవంతుని అస్థిత్వాన్ని విశ్వసించని న్యాయ, యోగ, వైశేషిక సాంఖ్య దర్శనాలకు గల పేరు?
1) మీ మాంస దర్శనాలు 2) న్యాయ దర్శనాలు
3) యోగ దర్శనాలు 4) భౌతిక దర్శనాలు

235) భగవంతుని అస్థిత్వంలో నమ్మకం ఉంచినవి?
1) రెండు మీమాంస దర్శనాలు
2) మూడు మీమాంస దర్శనాలు
3) నాలుగు మీమాంస దర్శనాలు
4) ఐదు మీమాంస దర్శనాలు

236) ఇహము, సత్యము, పరము మిథ్య అని భావించి ప్రవచించిన వారు?
1) అజీవకులు 2) బౌద్ధులు
3) జైనులు 4) చార్వాకలు

237) చార్వాక వాదానికి గల మరొక పేరు?
1) లోకాయత్య వాదం 2) శ్రమణవాదం
3) మాధ్యమికవాదం 4) శూన్యవాదం

238) సమాజం ఆధ్యాత్మికపరంగా తీవ్ర అయోమయానికి గురైన కాలం?
1) క్రీ.పూ.3వ శతాబ్దం 2) క్రీ.పూ. 4వ శతాబ్దం
3) క్రీ.పూ. 5వ శతాబ్దం 4) క్రీ.పూ. 6వశతాబ్దం

239) పూర్వ మీమాంసా వాదానికి మూల పురుషుడు?
1) జైమిని 2) బాదరాయణుడు
3) కపిలుడు 4) కణాదుడు

240)కర్మ మార్గాన్ని సమర్థించునది?
1) ఉత్తర మీమాంస 2) న్యాయ మీమాంస
3) పూర్వ మీమాంస 4) యోగ మీమాంస

241)జ్ఞాన మార్గాన్ని సమర్థించునది?
1) పూర్వ మీమాంస 2) న్యాయ మీమాంస
3) యోగ మీమాంస 4) ఉత్తర మీమాంస

242)ఉత్తర మీమాంస వాదానికి మూల పురుషుడు?
1) జైమిని 2) కపిలుడు
3) బాదరాయణుడు 4) కాణాదుడు

243)అత్యంత ప్రాచీనమైన మతం?
1) బౌద్ధ మతం 2) అజ్వీక మతం
3) జైన మతం 4) చార్వాక మతం

244)బుద్ధుని కాలానికి నిగ్రంథులు ఉన్నట్లు తెలిపింది?
1) మహావిభాషశాస్త్రం 2) శతశాస్త్రం
3) అభిదమ్మకోశ 4) బౌద్ధ వాఙ్మయం

245)జైనులకు గల మరొక పేరు?
1) చార్వాకులు 2) శ్రమణులు
3) లోకాయతులు 4) నిగ్రంథులు

246)రెండవ తీర్థంకరుడు?
1) రుషభనాథుడు 2) పార్శ్వనాథుడు
3) అజితనాథుడు 4) సంభవనాథుడు

247)మూడవ తీర్థంకరుడు?
1) అజితనాథుడు 2) రుషభనాథుడు
3) సంభవనాథుడు 4) పార్శ్వనాథుడు

248)అభినందనాథుడు ఎన్నవ తీర్థంకరుడు?
1) 3 2) 5
3) 2 4) 4

249)సుమతినాథుడు ఎన్నవ తీర్థంకరుడు?
1) 5 2) 2
3) 3 4) 4

250)అరిష్టనేమి ఎన్నవ తీర్థంకరుడు?
1) 19 2) 20
3) 22 4) 21

251)23వ తీర్థంకరుడు?
1) అరిష్టనేమి 2) పార్శ్వనాథుడు
3) మహావీరుడు 4) సుమతినాథుడు

252)24వ తీర్థంకరుడు?
1) మహావీరుడు 2) రుషభనాథుడు
3) అజితనాథుడు 4) సంభవనాథుడు

253)కృష్ణుని బంధువుగా గావించబడిన తీర్థంకరుడు?
1) అరిష్టనేమి 2) మహావీరుడు
3) సుమతినాథుడు 4) సంభవనాథుడు

254)శ్రమణులు అని కూడా పిలువబడినవారు?
1) జైనులు 2) బౌద్ధులు
3) అజీవకులు 4) చార్వాకులు

255)శ్రమణుల గురించి ప్రస్తావించినవి?
1) వేదాలు 2) ఉపనిషత్తులు
3) బ్రాహ్మణాలు 4) షడ్దర్శనాలు

256)మహావీరునికి ముందు ఉన్నవారు?
1) చార్వాకులు 2) నిగ్రంథులు
3) శ్రమణులు 4) లోకాయతులు

257)వేదాలలో శ్రమణుల మతంగా ప్రస్తావించిన మతం?
1) బౌద్ధం 2) జైనం
3) అజ్వీక 4) చార్వాక

258)జైన మత మార్గదర్శకులు ఎవరు?
1) బోధిసత్వులు 2) తీర్థంకరులు
3) విశ్వచక్రవర్తులు 4) సలక పురుషులు

259)జీవన స్రవంతిని దాటుటకు వారధి నిర్మించినవారు అనునది దేని అర్థమును తెలుపును?
1) తీర్థంకరులు 2) బుద్ధుడు
3) తటాగతుడు 4) అర్హంత్

260)రుగ్వేద మంత్రంలో ప్రస్తావించబడిన తీర్థంకరులు?
1) రుషభనాథుడు, పార్శ్వనాథుడు
2) పార్శ్వనాథుడు, అరిష్టనేమి
3) అరిష్టనేమి, అజితనాథుడు
4) రుషభనాథుడు, అరిష్టనేమి

261)విష్ణు, భాగవత పురాణాలలో నారాయణుని అవతారంగా ప్రస్తావించబడిన తీర్థంకరుడు?
1) సంభవనాథుడు 2) రుషభనాథుడు
3) అజితనాథుడు 4) పార్శ్వనాథుడు

262)జైన మతానికి ఆద్యుడు మరియు మొదటి తీర్థంకరుడు?
1) అజితనాథుడు 2) రుషభనాథుడు
3) పార్శ్వనాథుడు 4) సంభవనాథుడు

263)కాశీ రాజైన అశ్వసేనుడి కుమారుడు?
1) రుషభనాథుడు 2) పార్శ్వనాథుడు
3) అజితనాథుడు 4) సరభవనాథుడు

264)సత్య, అహింస, అపరిగ్రహ, అస్తేయ అను 4 సిద్ధాంతాలు ప్రచారం చేసింది?
1) రుషభనాథుడు 2) వర్ధమాన మహావీరుడు
3) పార్శ్వనాథుడు 4) అరిష్టనేమి

265)రుషభనాథునికి సంబంధించిన జైనమత చిహ్నం?
1) వృషభము 2) శంఖము
3) గుర్రము 4) సర్పము

266)నేమనాథునికి సంబంధించిన చిహ్నం?
1) వృషభము 2) శంఖము
3) గుర్రము 4) సర్పము

267)పార్శ్వనాథునికి సంబంధించిన చిహ్నం?
1) వృషభము 2) గుర్రము
3) శంఖం 4) సర్పం

268)మహావీరునితో బంధుత్వం గల మగధ రాజు?
1) బింబిసారుడు 2) బిందుసారుడు
3) అశోకుడు 4) కాల అశోకుడు

269)వర్ధమానుడి సోదరుడు?
1) మహాపద్మనందుడు 2) బింబిసారుడు
3) నందివర్ధనుడు 4) బిందుసారుడు

270)సత్యాన్ని కనుగొనాలని ప్రయత్నించిన వర్ధమానునికి సన్యసించుటకు అనుమతి ఇచ్చినవాడు?
1) అశ్వసేనుడ 2) బింబిసారుడు
3) నందివర్ధనుడు 4) బిందుసారుడు

271)వర్ధమానుడు తపస్సు చేసింది ఏ వృక్షం కింద?
1) బోధి వృక్షం 2) సాల వృక్షం
3) వేప వృక్షం 4) రావి వృక్షం

272)జైన వేదాంతం ప్రకారం కైవల్యం పొందుటకు ఆత్మ దాటవలసిన దశల సంఖ్య?
1) 12 2) 13
3) 15 4) 14

273)వర్ధమాన మహావీరుని తరువాత జైనుల ముఖ్య గురువు?
1) ఆర్య సుధర్ముడు 2) భద్రబాహుడు
3) స్థూలభద్రుడు 4) మునిచంద్రుడు

274)జైన మత పవిత్ర గ్రంథాలకు పేరు?
1) అగములు 2) అంగాలు
3) పీఠికలు 4) రత్నములు

275)పార్శ్వనాథుని వాదాన్ని సమర్థించినవారు?
1) దిగంబరులు 2) మహాయానులు
3) శ్వేతాంబరులు 4) హీనయానులు

276)మహావీరుని వాదాన్ని అనుసరించినవారు?
1) శ్వేతాంబరులు 2) మహాయానులు
3) హీనయానులు 4) దిగంబరులు

277)కాలక్రమంలో శ్వేతాంబరులలో ఏర్పడిన శాఖ?
1) సుమేయులు 2) థేరపంథినులు
3) మహాయానులు 4) హీనయానులు

278)కాలక్రమంలో దిగంబరులలో ఏర్పడిన మరొక శాఖ?
1) సుమేయులు 2) థేర పంథినులు
3) మహాయానులు 4) హీనయానులు

279)కళింగ నుండి మహా పద్మనందుడు జైన విగ్రహాలు తీసుకొని వెళ్లినట్లు తెలియజేయు ఖారవేలుని శాసనం?
1) జునాగఢ్ శాసనం 2) హథీగుంఫా శాసనం
3) విప్పర్ల శాసనం 4) నందంపూడి శాసనం

280)చాళుక్య కుమారపాలుని ఆస్థానంలో ఉండిన ప్రముఖ పండితుడు?
1) హేమచంద్రుడు 2) మునిచంద్రుడు
3) కొండకుందాచార్యుడు
4) పద్మగుప్తుడు

281)జృంబికా గ్రామం ఏ నది ఒడ్డున ఉంది?
1) నిరంజ నది 2) వరుణ నది
3) అసి నది 4) రిజుపాలికనది

282)కోరికలను జయించినవాడు అని దేనికి అర్థం?
1) బుద్ధుడు 2) జీనుడు
3) తటాగథుడు 4) తీర్థంకరుడు

283) మహావీరుని అనుచరులకు గల పేరు?
1) నిగ్రందులు 2) తీర్థంకరులు
3) శ్రమణులు 4) లోకాయతులు

284)నిగ్రంథులు అనగా అర్థం ఏమిటి?
1) బంధాల నుండి విముక్తం కాబడినవారు
2) కోరికలను జయించినవారు
3) సత్యాన్ని తీసుకున్నవారు
4) బోధి పొందినవారు

285)వర్ధమాన మహావీరునికి సమకాలీనుడు?
1) గౌతమబుద్ధుడు 2) సిద్ధోధనుడు
3) రాహులుడు 4) బిందుసారుడు

286)మహావీరుడు జోడించిన 5వ సూత్రం ఏది?
1) అస్తేయం 2) బ్రహ్మచర్యం
3) అపరిగ్రహం 4) అహింస

287)పావాపురి పాలకుడైన హస్తిపాలుని గృహంలో మరణించింది?
1) వర్ధమాన మహావీరుడు
2) పార్శ్వనాథుడు 3) అరిష్టనేమి
4) రుషభనాథుడు

288)జైనమత సంఘంలోని సభ్యులు?
1) తీర్థంకరులు 2) శ్రమణులు
3) లోకాయతులు 4) ఉపాసకులు

289)వర్ధమాన మహావీరునికి గల జైనమత చిహ్నం?
1) పులి 2) వృషభం
3) సింహం 4) సర్పం

290)ఆత్మల పునర్జన్మ సిద్ధాంతం, కర్మ సిద్ధాంతాలలో నమ్మకం ఉంచినది?
1) బౌద్ధ మతం 2) అజ్వీక మతం
3) జైన మతం 4) చార్వాక మతం

291)అహింసకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన మతం?
1) బౌద్ధ మతం 2) జైన మతం
3) అజ్వీక మతం 4) చార్వక మతం

292)శాద్వాదము/అనేకాంతరవాదము అనునవి?
1) జైన మతానికి ఇతర పేర్లు
2) బౌద్ధ మతానికి ఇతర పేర్లు
3) అజ్వీక మతానికి ఇతర పేర్లు
4) చార్వాక మతానికి ఇతర పేర్లు

293)అర్థమాగధ భాషలో రచించబడిన మహావీరుని బోధనల గ్రంథం?
1) గాథాకోశ 2) ప్రవచనాసారం
3) సూత్రాంగాలు 4) పరిశిష్ట పర్వం

294)మహావీరుడు బోధనలు ఏ భాషలో చేశాడు?
1) అర్థమాగధి 2) పాళీ
3) సంస్కృతం 4) హిందీ

295)జైన మతంలో కల్ప సూత్రాల రచయిత?
1) కొండకుందాచార్యుడు 2) భద్రబాహు
3) మునిచంద్రుడు 4) స్థూలభద్రుడు

296)అధిక సంఖ్యలో బుద్ధుడు తన బోధనలను ఎక్కడ విడుదల చేశారు?
1) శ్రావస్తి 2) మగధ
3) కోశల 4) అవంతి

297)ఇండియన్ ఐన్‌స్టీన్ అని ఎవరిని అంటారు?
1) కొండకుందాచార్యుడు 2) ఆచార్య నాగార్జునుడు
3) ధర్మకీర్తి 4) సోమదేవసూరి

298)లైట్ ఆఫ్ ఏసియా/ఆసియాగా ఎవరిని పేర్కొంటారు?
1) ఆచార్య నాగార్జునుడు 2) వర్ధమాన మహావీరుడు
3) గౌతమబుద్ధుడు 4) బలరాముడు

299)నిర్గంథజ్ఞాతపుత్ర అనేది ఎవరి పేరు?
1) గౌతమి బుద్ధుడు 2) ఆచార్య నాగార్జునుడు
3) బలరాముడు 4) వర్ధమాన మహావీరుడు

300)సంకర్షణ అని ఎవరికి పేరు?
1) వర్ధమానమహావీరుడు 2) గౌతమ బుద్ధుడు
3) బలరాముడు 4) ఆచార్య నాగార్జునుడు

301)జైన సన్యాసుల ప్రవర్తనలను వివరించే సమాచారి ఎందులో భాగంగా ఉంది?
1) కల్ప సూత్రాలు 2) సూత్రాంగాలు
3) గాథాకోశ 4) ప్రవచనాసారం

302)వాసుదేవ కృష్ణుని గురించి చెప్పిన మొట్టమొదటి శిలాశాసనం ఏది?
1) హథిగుంఫా శాసనం 2) మధుర స్తంభశాసనం
3) జునాగఢ్ శాసనం 4) నందంపూడి శాసనం

303)అశోక చెట్టును ఏ మతశాఖ పూజ చేస్తుంది?
1) బౌద్ధులు 2) జైనులు
3) చార్వాకులు 4) అజీవకులు

304)వర్ధమాన మహావీరుని రెండవ తరం శిష్యులను ఏమని పిలుస్తారు?
1) గంధరాలు 2) నిగ్రంథులు
3) శ్రమణులు 4) లోకాయతులు

305)ప్రముఖ జైన మతాచార్యులు కొండ కుందాచార్యులు రచించిన గ్రంథం?
1) గాథాకోశ 2) కల్పసూత్రాలు
3) సూత్రాంగాలు 4) ప్రవచనాసారం

306)ప్రముఖ జైన గ్రంథం గాథాకోశ రచయిత?
1) మునిచంద్రుడు 2) హేమచంద్రుడు
3) స్థూలభద్రుడు 4) భద్రబాహుడు

307)జైనులు పూజించు స్త్రీ దేవత?
1) నిత్యాదేవి 2) విద్యాదేవి
3) నీలాదేవి 4) వనదేవి

308)జైన మతానికి, హిందూ మతానికి గల పోలిక ఏది?
1) దైవాన్ని పూజించే విధానం
2) జీవన విధానం
3) అంత్యక్రియలు చేసే విధానం
4) వర్ణ వ్యవస్థను గుర్తించుట

309)జైన, బౌద్ధ మత స్థాపకులు ఏ వర్ణానికి చెందినవారు?
1) క్షత్రియ 2) బ్రాహ్మణ
3) వైశ్య 4) శూద్ర

310)కానరాసి (కన్నడం), సౌరసేని (మరాఠి) వంటి ప్రాంతీయ భాషల అభివృద్ధికి కారణం ఎవరు?
1) బౌద్ధులు 2) జైనులు
3) అజ్వికులు 4) చార్వాకులు

311) వజ్రాయన బౌద్ధ మతంలో బుద్ధుని భార్య?
1) యశోద 2) యశోధర
3) సుజాత 4) తార

312)పంచాక్షరి మంత్రం మొట్టమొదటిసారిగా ఏ గ్రంథంలో ప్రస్తావించ బడింది?
1) ప్రవచనాసారం 2) పరిశిష్ట పర్వమ్
3) కల్ప సూత్రాలు 4) శిలప్పాధికారము

313)ఉత్తరదిశ వైపు ముఖమును ఉంచి ఖననం చేసే శైవ మత శాఖ ఏది?
1) లింగాయతులు 2) శ్రమణులు
3) నిగ్రంథులు 4) గంధరాలు

314)వరుణ, అసి నదుల మధ్య ప్రాంతంలోని మహాజనపదం?
1) వత్స 2) లిచ్ఛావీ
3) కాశీ 4) అంగ

315)కోసల రాజ్యాన్ని రెండుగా విభజించునది?
1) వేత్రవతీ నది 2) సరయు నది
3) వరుణ నది 4) అసి నది

316)గిరి వజ్రపురము, రాజగృహము, పాటలీపుత్రము ఏ రాజ్యానికి రాజధానులు?
1) మగధ 2) కాంభోజ
3) కురు 4) పాంచాల

317)బుద్ధునికి పూర్వుడు మరియు గొప్ప తత్వవేత్త అయిన మిథిల రాజు ఎవరు?
1) కపిలుడు 2) జనకుడు
3) కాణాదుడు 4) గౌతముడు

318)వత్స రాజధాని అయిన కౌశాంబి ఏ నదీ తీరంలో కలదు?
1) వేత్రవతి 2) వరుణ
3) యమున 4) అసి

319)గ్రీకు రచయితలచే అగ్రమిస్ అని వర్ణించబడినవాడు?
1) మహాపద్మనందుడు 2) ధననందుడు
3) బింబిసారుడు 4) కాల అశోకుడు

320)కళింగ రాజ్యాన్ని మగధ సామ్రాజ్యంలో కలిపినది?
1) నందులు 2) హర్యంక
3) శిశునాగ 4) మౌర్యులు

321)అలెగ్జాండర్‌కు సమకాలీకుడైన నందరాజు?
1) మహాపద్మనందుడు 2) ఉదయనందుడు
3) నాగనందుడు 4) ధననందుడు

322)ధననందుని యొక్క అపార ధనసందర ప్రస్తావించిన గ్రంథం?
1) ప్రవచనా సారం 2) శతశాస్త్రం
3) మహావిభాషశాస్త్రం 4) కథాసరిత్సాగరం

323)పరశురాముని వలె క్షత్రియులను హతమార్చాడని పురాణాలు వర్ణించిన నందరాజు ఎవరు?
1) ధననందుడు 2) ఉదయనందుడు
3) నాగనందుడు 4) మహా పద్మనందుడు

324)మగధ సామ్రాజ్యాన్ని పాలించిన రాజ వంశాల క్రమం?
1) హర్యాంక, శిశునాగ, నంద
2) నంద, హర్యాంక, శిశునాగ,
3) శిశునాగ, నంద, హర్యాంక,
4) నంద, శిశునాగ, హర్యాంక

325)మగధ సామ్రాజ్యాన్ని మౌర్యులకు పూర్వం పాలించిన రాజ వంశాలను పేర్కొన్న పురాణం ఏది?
1) విష్ణు పురాణం 2) గౌడ పురాణం
3) పద్మ పురాణం 4) మత్స్య పురాణం

326)మత్స్య రాజ్య స్థాపకుడు?
1) వారాటుడు 2) హరరాయణుడు
3) బాదరాయణుడు 4) కపిలుడు

327)అవంతి రాజ్యాన్ని రెండుగా విభజించిన నది?
1) యమునా నది 2) వేత్రవదీ నది
3) వరుణ నది 4) అసి నది

328)షోడశ మహాజన పదాలలోని 15 రాజ్యాలు వింధ్య పర్వతాలకు ఉత్తరంగా ఉండగా వింధ్య పర్వతాలకు దక్షిణంగా ఉండిన ఒకే ఒక రాజ్యం ఏది?
1) అవంతి 2) పాంచాలా
3) శూరసేన 4) అశ్మక

329)మహాజనపద కాలంలో భూమి శిస్తు ఎంత?
1) 1/3 వంతు 2) 1/4 వంతు
3) 1/5 వంతు 4) 1/6 వంతు

330)మహాజనపద కాలంలో ప్రముఖ విద్యాకేంద్రాలు?
1) గాంధార, తక్షశిల 2) తక్షశిల, కాశీ
3) తక్షశిల, అవంతి 4) తక్షశిల, అంగ

331)క్రీ.పూ. 6వ శతాబ్దం నుండే మహాజన పదాల మధ్య తీవ్ర సంఘర్షణ ఏ ప్రాంత ఆధిపత్యం కోసం జరిగింది?
1) జీలం, సింధు నదీ ప్రాంతాలపై
2) గంగా, బ్రహ్మపుత్ర నదీ ప్రాంతాలపై
3) నర్మద, తపతి నదీ ప్రాంతాలపై
4) గంగా, యమున నదీ ప్రాంతాలపై

332)భారతదేశ చరిత్రలో ప్రథమ సామ్రాజ్యంను స్థాపించినది?
1) మగధ 2) కోసల
3) కాశీ 4) వజ్జి

333)వనదుర్గంగా బాసిల్లిన మగధ రాజధాని?
1) రాజగృహం 2) గిరివజ్రపురం
3) పాటలీపుత్రం 4) వైశాలి

334)స్థలదుర్గంగా బాసిల్లిన మగధ రాజధాని?
1) రాజగృహం 2) పాటలీపుత్రం
3) వైశాలి 4) గిరివజ్రపురం

335)జలదుర్గంగా బాసిల్లిన మగధ రాజధాని?
1) గిరివజ్రపురం 2) పాటలీపుత్రం
3) వైశాలి 4) రాజగృహం

336)బింబిసారుని కాలంలో మగధ రాజధాని?
1) గిరివజ్రపురం / రాజగృహం
2) పాటలీపుత్రం
3) వైశాలి 4) కౌశాంబి

337)తండ్రిని వధించి సింహాసనం ఎక్కినట్లు బౌద్ధ వాఙ్మయం పేర్కొన్న మగధ రాజు?
1) కాల అశోకుడు 2) అశోకుడు
3) అజాతశత్రువు 4) కనిష్కుడు

338)గౌతమబుద్ధుని రాక,దర్శనమునకు అజాతశత్రువు వేచి ఉన్నట్లు చిత్రణలు కలది?
1) మందత శిల్పం 2) సోపారా శిల్పం
3) కాందహార్ శిల్పం 4) బార్హుత్ శిల్పం

339)శత్రువులపై బరువైన రాళ్లు విసిరే మహాశిలకంటక అనే యంత్రమును ఉపయోగించినది?
1) బింబిసారుడు 2) అజాతశత్రువు
3) అశోకుడు 4) మహాపద్మనందుడు

340)ఆధునిక కాలంలో పాటలీపుత్రంకు గల పేరు?
1) దర్భంగా 2) పాట్నా
3) పూర్నియా 4) గయ

341)బింబిసారుని ఆస్థానంలోని ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యుడు?
1) పుక్కుసతి 2) వస్సాకర
3) జీవకుడు 4) చేతకుడు

342)పురాణాలలో పేర్కొనబడిన కాల అశోకుని పేరు?
1) అరుమోలి 2) కాకవర్ణుడు
3) దేవానాంప్రియ ప్రియదర్శి
4) అజితుడు

343)భారతదేశ చరిత్రలో కనిపించే మొదటి క్షత్రియేతర, బ్రాహ్మణేతర రాజవంశం ఏది?
1) నంద వంశం 2) శిశునాగ వంశం
3) హర్యాంక వంశం 4) మౌర్య వంశం

344)మహా పద్మనందుడు అజ్ఞాత కులజుడు అని పేర్కొన్నవి?
1) బ్రహ్మణులు 2) ఉపనిషత్తులు
3) పురాణాలు 4) వేదాలు

345)నాసిక్ & కన్హేరిలలో ఏ తెగకు చెందిన బౌద్ధమతము సుప్రతిష్ఠమైనది?
1) సర్వస్తివాదనులు 2) స్తావిర వాదినులు
3) తేర వాదినులు 4) బాధ్రయానికా

346)జైన మతం వర్ధిల్లిన అనేక కేంద్రాలలో ఏ కేంద్రం క్రీ.శ. ఒకటవ, రెండవ శతాబ్దాలలో వజ్రముని అధ్వర్యంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా అభివృద్ధి చెందింది?
1) కౌశాలి 2) రాజగృహం
3) వైశాలి 4) ఉజ్జయిని

347)నాగ ముచిలిందుడు ఈ మతానికి సంబంధించిన పాత్ర?
1) బౌద్ధం 2) జైనం
3) శైవం 4) వైష్ణవం

348)బుద్ధగుప్తుడు ఒక గొప్ప?
1) నాటకకర్త 2) వ్యాకరణ శాస్త్రవేత్త
3) మహానావికుడు 4) చిత్రకారుడు

349)ప్రతీయ సముత్పాదన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?
1) ఆది శంకరాచార్యులు 2) వర్ధమాన మహావీరుడు
3) గౌతమి బుద్ధుడు 4) అజితకేశ కంబాలిన్

350)"సల్లేఖన" ఈ మతానికి చెందింది?
1) బౌద్ధం 2) శైవం
3) సిక్కు 4) జైనం

351)ప్రాచీన సమాజంలో ఏ వర్గం వారు జైన మతాన్ని ఎక్కువగా అనుసరించేవారు?
1) వర్తకులు 2) వృత్తి పనివారు
3) వ్యవసాయదారులు 4) క్షత్రియులు

352)అమరావతి, జగ్గయ్యపేట & నాగార్జున కొండలలో నిర్మించిన స్థూపములు మరియు విహారములు ఎవరి మృత అవశేషములపై నిర్మించబడినవనగా?
1) నాగార్జునుడు 2) మహావీరుడు
3) గౌతమబుద్ధుడు 4) గోమటేశ్వరుడు

353)ఆంధ్రలోని దుర్గములను గురించి ప్రథమంగా పేర్కొన్నది?
1) కౌటిల్యుడు 2) అశోక శాసనాలు
3) మెగస్తనీస్ 4) గౌతముడు

354)క్రింది వానిలో ఏది బౌద్ధమతానికి సంబంధించదు?
1) ఆర్య సత్యములు 2) అష్టాంగ మార్గం
3) దశవత్థుణి 4) చతుర్వ్యూహాలు

355)ఉత్తర భారతదేశంలో కరవు వచ్చినపుడు చంద్రగుప్త మౌర్యునితో బాటు ఎవరు దక్షిణానికి వచ్చినట్లు తెలుస్తుంది?
1) మేరుతుంగడు 2) భద్రబాహుడు
3) లకులీశుడు 4) స్థూలభద్రుడు

356)క్రింది వానిలో ఏది పిటికములలోనిది కాదు?
1) మహావంశ 2) అభిధమ్మ
3) వినయ 4) సుత్త

357)'అపరిగ్రహ' అనగా?
1) దొంగిలించకుండుట 2) సముపార్జన చేయకుండుట
3) బాధ కలిగించుకుండుట
4) వధించకుండుట

358)బౌద్ధ సంగములో చేరడానికి అనుమతి పొందిన తొలి మహిళ?
1) గౌతమి 2) మహామాయ
3) యశోధర 4) సుజాత

359)ఏది బౌద్ధ వాస్తుకళలో భాగం కాదు?
1) ఛత్ర 2) అండ
3) హర్మిక 4) అంతరాళ

360)క్రింది వారిలో జైనమతస్థుడు?
1) మినాండర్ 2) గౌతమీపుత్ర శాతకర్ణి
3) డెమిట్రియస్ 4) ఖారవేలుడు

361)రాతి చెక్కడాలతో అంతమైన శిల్పాలు కలిగిన ఎల్లోర గుహాల్లో ఏ భావాలు ప్రస్ఫుటించబడ్డాయి?
1) బ్రాహ్మణ భావాలు 2) బౌద్ధ భావాలు
3) జైన మత భావాలు
4) బ్రాహ్మణ, జైన మరియు బౌద్ధ మత భావాలు

362)కైవల్యం అనేది ఏ మతముకు సంబంధించినది?
1) బుద్ధిజం 2) జైనిజం
3) హిందూయిజం 4) సిక్కుయిజం

363)బౌద్ధమత శాఖలు అన్ని మూల సూత్రాలుగా అంగీకరించే 'నాలుగు ఉత్తమ సత్యాలు' 'ఎనిమిది, మార్గాలు' దేనిలో నిక్షిప్తం చేయబడినా యంటే?
1) వినయపీఠికలో 2) అభిదమ్మపీఠికలో
3) దమ్మచక్కపవత్తన సుత్తలో
4) దిగ్గనిఖాయలో

364)జైనుల ప్రథమ తీర్థాంకరుడు రిషబ దేవుడు ఎక్కడ నిర్యాణము చెందాడని విశ్వసిస్తారంటే?
1) శ్రావణ బెళగోళలో 2) కైలాస శిఖర పర్వతం వద్ద
3) సారనాథ్‌లో 4) గయలో

365)క్రింది వానిలో ప్రాచీన బౌద్ధవాఙ్మయం?
1) త్రిపీఠకములు, జాతకాలు
2) మహావంశం, దీప వంశం
3) ఆచారాంగ, సూత్రం, సూత్రకృతాంగము
4) శ్యాద్వాదము

366)అనేకాంతవాదం ఏ మతానికి సంబంధించినది?
1) హిందూవులు 2) జ్యూస్‌లు
3) జైనులు 4) బౌద్ధులు

367)తొలిజైన పరిషత్ ఏ రాజు కాలంలో జరిగింది?
1) మహపద్మనందుడు 2) ధననందుడు
3) అశోకుడు 4) చంద్రగుప్తుమౌర్యుడు

368)శ్వేతంబర జైన మతానికి నాయకుడు?
1) హేమచంద్రసూరి 2) భద్రబాహుడు
3) స్థూలభద్రుడు 4) కోండకుందాచార్యుడు

369)ఈ క్రింది వానిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి?
1) బుద్ధుడు చేసిన మొదటి భోదనకు చిహ్నం - చక్రం
2) గౌతమ బుద్ధునికి పుట్టుకకు చిహ్నం - తామర
3) గౌతమ బుద్ధుని జ్ఞానోదయానికి చిహ్నం - బోధివృక్షం
4) గౌతమ బుద్ధుడు ఇంటిని వదిలిపెట్టి పోవుటకు చిహ్నం - చైత్యం

370)గౌతమ బుద్ధుడు కుశినగరంలో మరణించేటప్పుడు అతని పక్కన ఉన్న శిష్యుడు ఎవరు?
1) సారిపుత్ర 2) ఆనంద
3) నాగసేన 4) అంబపాలి

జ్ఞానోదయ యుగం - KEY

1) 2	2) 1	3) 1	4) 2	5) 3	6) 1	7) 2	8) 3	9) 4	10) 3	11) 2	12) 1	13) 2	14) 3
15) 1	16) 4	17) 3	18) 1	19) 2	20) 3	21) 2	22) 3	23) 1	24) 3	25) 2	26) 3	27) 2	28) 1
29) 4	30) 1	31) 2	32) 3	33) 2	34) 3	35) 1	36) 3	37) 2	38) 1	39) 4	40) 1	41) 3	42) 1
43) 2	44) 1	45) 2	46) 1	47) 2	48) 4	49) 4	50) 1	51) 2	52) 1	53) 3	54) 2	55) 3	56) 1
57) 3	58) 2	59) 4	60) 2	61) 1	62) 2	63) 3	64) 3	65) 1	66) 3	67) 2	68) 3	69) 2	70) 4
71) 2	72) 3	73) 2	74) 3	75) 3	76) 3	77) 2	78) 1	79) 2	80) 3	81) 2	82) 4	83) 2	84) 4
85) 3	86) 1	87) 3	88) 1	89) 2	90) 3	91) 4	92) 4	93) 2	94) 3	95) 3	96) 3	97) 1	98) 1
99) 1	100) 2	101) 1	102) 2	103) 4	104) 1	105) 3	106) 1	107) 2	108) 2	109) 3	110) 2	111) 1	112) 2
113) 4	114) 4	115) 4	116) 1	117) 3	118) 2	119) 1	120) 1	121) 2	122) 1	123) 2	124) 3	125) 4	126) 2
127) 3	128) 2	129) 4	130) 1	131) 2	132) 1	133) 1	134) 3	135) 2	136) 1	137) 4	138) 1	139) 2	140) 1
141) 1	142) 2	143) 1	144) 4	145) 4	146) 4	147) 3	148) 1	149) 1	150) 3	151) 1	152) 3	153) 1	154) 2
155) 4	156) 1	157) 2	158) 2	159) 4	160) 3	161) 3	162) 1	163) 1	164) 3	165) 2	166) 3	167) 1	168) 3
169) 2	170) 3	171) 1	172) 2	173) 1	174) 2	175) 3	176) 1	177) 2	178) 1	179) 3	180) 4	181) 4	182) 2
183) 2	184) 1	185) 2	186) 3	187) 1	188) 2	189) 3	190) 2	191) 3	192) 4	193) 1	194) 2	195) 1	196) 1
197) 2	198) 4	199) 4	200) 3	201) 1	202)2	203) 1	204) 2	205) 3	206) 2	207) 1	208) 3	209) 1	210) 2
211) 2	212) 2	213) 3	214) 3	215) 2	216) 4	217) 1	218) 2	219) 4	220) 1	221) 1	222) 2	223) 1	224) 4
225) 3	226) 2	227) 3	228) 2	229) 1	230) 3	231) 2	232) 3	233) 1	234) 4	235) 1	236) 4	237) 1	238) 4
239) 1	240) 3	241) 4	242) 3	243) 3	244) 4	245) 4	246) 3	247) 3	248) 4	249) 1	250) 3	251) 2	252) 1
253) 1	254) 1	255) 1	256) 3	257) 2	258) 2	259) 1	260) 4	261) 2	262) 2	263) 2	264) 3	265) 1	266) 2
267) 4	268) 1	269) 3	270) 3	271) 2	272) 4	273) 1	274) 2	275) 3	276) 4	277) 2	278) 1	279) 2	280) 1
281) 4	282) 2	283) 1	284) 1	285) 1	286) 2	287) 1	288) 4	289) 3	290) 3	291) 2	292) 1	293) 3	294) 1
295) 2	296) 1	297) 2	298) 3	299) 4	300) 3	301) 1	302) 2	303) 4	304) 1	305) 4	306) 1	307) 2	308) 4
309) 1	310) 2	311) 4	312) 4	313) 1	314) 3	315) 2	316) 1	317) 2	318) 3	319) 2	320) 1	321) 4	322) 4
323) 4	324) 1	325) 4	326) 1	327) 2	328) 4	329) 4	330) 2	331) 4	332) 1	333) 2	334) 1	335) 2	336) 1
337) 3	338) 4	339) 2	340) 2	341) 3	342) 2	343) 1	344) 3	345) 3	346) 3	347) 1	348) 1	349) 3	350) 4
351) 1	352) 3	353) 3	354) 4	355) 2	356) 1	357) 1	358) 1	359) 4	360) 4	361) 2	362) 2	363) 1	364) 2
365) 1	366) 3	367) 4	368) 3	369) 4	370) 2								